ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ వద్ద నిత్య అన్నదానం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లో ఎస్.కోట తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం 300 మంది పేదలకు ఉచితంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, పట్టణ అధ్యక్షుడు కొణదం మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడిపి రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, ఎస్.కోట గ్రామ కమిటీ అధ్యక్షులు కోనేదం మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), ఐటీడిపి నియోజకవర్గ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), విశాఖ టీడీపీ పార్లమెంటరీ గవర సాధికార సమితి సభ్యులు శిలపరశెట్టి అయ్యప్ప శేఖర్, కనిశెట్టి ఈశ్వరరావు, వాకాడ చినబాబు, యువత ఎస్.టి.ఆర్, పెదగాడ రాజు, పండు, బడిగంట రవీంద్ర, హైటెక్ సురేష్, గనివాడ బంగారునాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర-గజపతినగరం: కొత్త వాలంటీర్లకు నియామక పత్రాలను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు మండలంలోని మరుపల్లి దావాల పేట గ్రామాల్లో కొత్త వాలంటీలను నియమించారు ఈ మేరకు వారికి జడ్పిటిసి గార తవుడు వైసిపి నాయకులు బెల్లాన త్రినాధ రావు లు అందజేశారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బూడి వెంకటరావు రెడ్డి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వీర జవాను శ్రీనివాసరావు చిత్రపటానికి పూలాభిషేకం

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో లింగాపురం గ్రామపంచాయతీ, మధుర గ్రామం అంట్ల వార గ్రామానికి చెందిన గుల్లిపల్లె. శ్రీనివాసరావు సిఆర్పిఎఫ్ లో పనిచేస్తూ 27-10-2018 సంవత్సరంలో అమరుడైనందున అమరవీరు జవాన్ జవాను కు ప్రభుత్వము ఆదేశాల ప్రకారం వీర జవాన్లకు మాభూమి-నా దేశం అనే శిలాఫలకం వద్ద, పంచాయతీ సర్పంచ్ బూరాడ తవిటి నాయుడు ఆధ్వర్యంలో, శనివారం, సిఆర్పిఎఫ్ కమాండెంట్ భగత్ సింగ్ శ్రీనివాసరావు చిత్రపటానికి తల్లిదండ్రులు పూలమాలు వేస్తూ అంజలి ఘటించారు. అనంతరం తల్లిదండ్రులకు శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్, కానిస్టేబుల్ దాసు, కోటపోలు నాయుడు, ఉపాధ్యాయులు జి రామకృష్ణ, అంగన్వాడి టీచర్ వెంకటరమణ, పాల్గొన్నారు.

అరిగిపాలెంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని అరిగి పాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ దుల్ల లక్ష్మి, సన్యాసిరావు పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి యశోద,ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో పారిశుధ్యం పనులు ముమ్మరంగా చేపట్టారు.పారిశుధ్యం పనుల్లో భాగంగా గ్రామంలోని మధ్య వీధి,రామాలయం వీధి,ప్రధాన రహదారి పక్కన గల ఇరువైపులా కాలువుల్లోని పూడికతీతను తీయించారు .కాలువల్లోని పూడిక తీత తీయడం వలన దోమల బారిన పడకుండా ఉంటామని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాలవుల్లో తీసిన పూడికి తీత ఆరిన వెంటనే ట్రాక్టర్ల సహాయంతో డంపింగ్ చేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి యశోద తెలిపారు.

పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని డిప్యూటీ డిఇఓ కె వాసుదేవరావు అన్నారు. నెల్లిమర్లలోని ఎంజెపి ఫిషర్ మేన్ బాలురు గురుకుల పాఠశాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ విజయ్ కుమార్ తో కలిసి తరగతి గదులు, కిచెన్ షెడ్ ను పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మరింత బాధ్యతగా పనిచేద్దాం

శతశాతం ఈ క్రాప్ నమోదు చేయాలి

జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు

బొబ్బిలి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష

విశాలాంధ్ర-విజయనగరం: మరింత బాధ్యతాయుతంగా పనిచేసి, అభివృద్ధిలో రాష్ట్రంలోనే జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు పిలుపునిచ్చారు. కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో, బొబ్బిలి నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయం, నీటి పారుదల, నాడు నేడు, వైద్యారోగ్యం, గృహనిర్మాణం, డ్వామా, పంచాయితీ రాజ్, గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న స్వచ్ఛ సంకల్పం తదితర అంశాలపై సమీక్షించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖాపరంగా బొబ్బిలి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతి నివేదికలను వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి మంత్రి ముత్యాలనాయుడు మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు వెళ్లినప్పుడే ప్రగతి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను ముందుగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ పరిస్థితి పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. శతశాతం ఈ క్రాప్ నమోదు కావాలని, లేదంటే రైతులు నష్టపోతారని సూచించారు. అక్టోబరు నాటికి అన్ని సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాన్ని పూర్తిచేసి, వినియోగంలోకి తేవాలని మంత్రి స్పష్టం చేశారు. జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, బొబ్బిలి సిహెచ్‌సి అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులను ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. పడకల సంఖ్యను 50కి పెంచాలని, దానికి అసరమైన సామగ్రి కోసం తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. తెర్లాంలో విద్యుత్ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, పెద్ద మండలం కావడంతో, పూర్తిస్థాయిలో విద్యుత్ సిబ్బందిని నియమించాలని కోరారు. విద్యుత్ సరఫరా నిర్వహణ మరింత మెరుగు పర్చాలన్నారు. ఇనప విద్యుత్ స్థంభాల స్థానంలో సిమ్మెంటు స్థంభాలను వేయాలని సూచించారు. సచివాలయ భవనాలు, ఆర్‌బికెలు, వెల్ నెస్ సెంటర్ల భవనాలను పూర్తి చేయడానికి అదనపు నిధులను విడుదల చేస్తూ, ప్రభుత్వం జీవో జారీ చేసిందని, పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.

బొబ్బిలి ఎంఎల్‌ఏ శంబంగి వెంకట చినప్పలనాయుడు మాట్లాడుతూ, నియోజక వర్గంలోని పలు సమస్యలు ప్రస్తావించారు. గొల్లపల్లిలో కొత్త ఆర్‌బికెను మంజూరు చేయాలని కోరారు. తెర్లాం, ఇతర మండలాల్లో విద్యుత్ సమస్యలను ప్రస్తావించారు. తోటల మధ్యనుంచి విద్యుత్ లైన్లు వేశారని, వాటిని రోడ్డు ప్రక్కకు మార్చాలని కోరారు. వ్యవసాయ కనెక్షన్లు పెండింగ్ లేకుండా వెంటనే ఇప్పించాలన్నారు. బొబ్బిలి సిహెచ్‌సిలో పడకల సంఖ్యను పెంచాలని, పై అంతస్థు నిర్మాణానికి నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, సిపిఓ పాదిలాపు బాలాజీ, బొబ్బిలి మున్సిపల్ ఛైర్మన్ మురళీకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, బొబ్బిలి నియోజక వర్గంలోని ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

విజయం సాధించిన రెబల్ సత్తిబాబు

అధికార పక్షం బెదిరింపులే కారణం అంటున్న విశ్లేషకులు

వైసిపి, టిడిపి ఒక్కటికూడా దక్కని విజయం

విశాలాంధ్ర-పూసపాటి రేగ : కొప్పెర్ల గ్రామంలో శనివారం పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. గ్రామంలో మాజీ సర్పంచ్ పైడి వెంకటరమణ మరణానంతరం అతని భార్య పార్వతమ్మను సర్పంచిగా వైసిపి వర్గాలు పోటీల్లో నిలిపారు. ప్రధాన ప్రత్యర్థి అయిన టిడిపి వైసిపి తో కుమ్మక్కై అభ్యర్థిని నిలబెట్టకపోవడంతో గత కొంతకాలంగా వైసీపీకి రెబల్‌గా చెప్పుకుంటున్న శంకబత్తుల సత్తిబాబు ఇండిపెండెంట్ గా పోటీ చేశారు. గ్రామంలో మాజీ సర్పంచ్ వెంకటరమణ మరణం అనంతరం కనుక సానుభూతి ఓట్లు పడతాయని, దాంతోపాటు తెలుగుదేశం పార్టీ ఓట్లన్నీ వైసీపీ ఓట్లుగా మార్చుకోగలమని వైసిపి అభిప్రాయపడింది. అయితే ప్రత్యర్థులు ఇద్దరు ఒక్కటిగా కలవడంతో రాజకీయాన్ని గ్రహించిన గ్రామ ఓటర్లు రెబల్ అభ్యర్థిని గెలిపించారు. ఈ గ్రామంలో మొత్తం 1626 మంది ఓటర్లు ఉండగా 1476 పోలింగ్ అయ్యి 90.77% అత్యధిక శాతం ఓటును వినియోగించుకున్నారు. 738 మంది మహిళలు వారికి సమానంగా 738 మంది పురుషులు ఓటు వినియోగించుకున్నారు 756 ఓట్లు ఇండిపెండెంట్ అభ్యర్థికి 668 ఓట్లు వైసీపీ అభ్యర్థికి 35 ఓట్లు నోటా కి 17 ఓట్లు పనికిరానివి అయ్యి 88 ఓట్ల మెజార్టీతో ఇండిపెండెంట్ అభ్యర్థి శంకబత్తుల సత్తిబాబు ఘన విజయం సాధించారు. గెలుపును నిర్ధారిస్తూ పోలింగ్ అధికారి ఉత్తర్వపత్రాన్ని సత్తిబాబుకు అందజేశారు ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు

ఉద్యోగుల సమస్యల పరష్కారానికి ఏపీ ఎన్జీవో మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొబ్బిలి : ఈ నెల 21, 22 తేదిలలో విజయవాడ లో జరగబోయే ఏపీ ఎన్జీవో రాష్ట్ర కౌన్సిల్ మహా సభకు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని బొబ్బిలి ఏపీ ఎన్జీవో తాలూకా అధ్యక్ష కార్యదర్శులు గొర్లి సూర్యనారాయణ బురిడీ రామారావులు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా ముఖ్య మంత్రి .వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ, ఆర్థిక మంత్రి. బుగ్గాన రాజేంద్ర నాద్ రెడ్డి, ముఖ్య సలహాదారులు సజ్జల రామ కృష్ణా రెడ్డి, ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస రావు, ఏపీ ఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి. కె.వి.శివారెడ్డి లు రాష్ట్ర మహా సభలకు హాజరుకా నున్నా రని బొబ్బిలి ఏపీ ఎన్జీవో తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులు, బొబ్బిలి అర్బన్ మరియు బొబ్బిలి మండలం, సీతానగరం మండ లం, బలిజిపేట మండలం లలో ఉన్న ఉద్యోగులు అందరు ఈ రాష్ట్ర మహాసభలకు హాజరై ఉద్యోగులు హక్కులు పరిష్కారం కోసం పెద్ద ఎత్తున రాష్ట్ర మహా సభలకు పై మండలం లలో ఉన్న ఉద్యోగులు అందరు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బొబ్బిలి ఏపీ ఎన్జీవో తాలూకా ప్రెసిడెంట్ బొబ్బిలి ఏపీ ఎన్జీవో తాలూకా యూనిట్ అధ్యక్షులు . గొర్లి.సూర్యనారాయణ, ఏపీ ఎన్జీవో తాలూకా సెక్రటరీ .బురిడి.రామారావు పిలుపునిచ్చారు.

పంచాయతీ వార్డు సభ్యులు గా పూడి సత్యవతి గెలుపు

విశాలాంధ్ర-తెర్లాం : బాడంగి మండలం లో గల పాల్తేరు గ్రామంలో ఇటీవల కాలంలో ఖాళీ అయినా ఆరువ వార్డు సభ్యులు ఎన్నికలు శనివారం ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎన్నికల అధికారి ఎం రాజేశ్వరి విలేకరులకు తెలిపారు ఈ ఎన్నికల్లోపూడి సత్యవతి 39 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు ఆరువా వార్డ్ లో మొత్తం ఓట్లు 180 కాగా 120 ఓట్లు పోలయ్యాయి అందులో రెండు ఓట్లు చెల్లని వి గాను ఒక ఓటు నోటాకు పడినట్లు ఆమె తెలిపారు మిగిలిన 117 ఓట్ల కు గాను అందులో 78 ఓట్లు పూడి సత్యవతికి రాగా 39 ఓట్లు ప్రత్యర్థి మార్పిన లక్ష్మికి పోలైనట్లు తెలిపారు దీంతో 39 ఓట్లు మెజార్టీతో పూడి సత్యవతి 6వ వార్డు సభ్యులుగా గెలుపొందినట్లు ఎన్నికల అధికారి తెలియపరిచారు ఆమెతోపాటు సూర్యనారాయణ డి సత్యనారాయణ కే ఈశ్వరరావు ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు.

ఉప ఎన్నికల్లో గౌతమి గెలుపు

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం పెంట శ్రీరాంపురం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ ఉప ఎన్నికలో కరక గౌతమి 146 ఓట్ల మెజారిటీతో వైసీపీ మద్దతుదారులైన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరు బండి జైహింద్ కుమార్ జడ్పిటిసి సభ్యులు వర్రీ నరసింహ మూర్తి వైసీపీ కార్యకర్తల మద్దతుతో విజయం సాధించారు వార్డ్ మెంబర్గా గేదెలవిజయ 15 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు ధ్రువీకరణ పత్రాలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణ అందజేశారు ఓటును వినియోగించుకునేందుకు ప్రజలు అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చారు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పోలింగ్ కొనసాగింది 88% ఓటు హక్కును ప్రజల వినియోగించుకున్నారు ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగింది పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

వార్డు ఎన్నికలలో వైసీపీ గెలుపు

విశాలాంధ్ర-జామి: మండలంలోని లొట్లపల్లి గ్రామ పంచాయితీ పరిదిలోని 10వార్డుకు శనివారం జరిగిన ఉప ఎన్నిక లో వైసీపీ వియం సాదించింది. వైసీపీ బలపర్చిన అభ్యర్థి పల్ల గంగమ్మ 10 ఓట్లు మెజారిటీతో సమీప టీడీపీ అభ్యర్థి చందక గౌరిపై గెలుపొందారు. ఉదయం 9గంటలకే ఎన్నికను ప్రారంభించారు. రిటర్నింగ్ అధికారి గంగరాజు ఆద్వర్యంలో జరిగిన ఈఎన్నికలలో మొత్తం 131 ఓట్లుకుగాను 110 ఓట్లు పోలయ్యాయి. ఈవార్డు ఎన్నికలో వైసీపీ, టీడీపీతోపాటు జనసేన అభ్యర్థిగా జన్నెల సత్యవమ్మ బరిలోకి దిగారు. ఎన్నిక సమయంలో టీడీపీ అభ్యర్థికి జనసేన మద్దతు పలకడంతో ఇరువురు మధ్య పోటీ నెలకొంది. ఈఎన్నికలో వైసీపీ అభ్యర్థికి 60ఓట్లు రాగా, టీడీపీ అభ్యర్థికి 50ఓట్లు వచ్చాయి. దీంతో కౌంటింగ్ అనంతరం వైసీపీ అభ్యర్థి 10ఓట్లు మెజారిటీతో గెలిచినట్లు ప్రకటించారు.

అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీ లో 'ర్యాగింగ్ నిరోధకత' పై అవగాహన

విశాలాంధ్ర-గరివిడి : స్థానిక అవంతీస్ సెయింట్ దెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీ లో శుక్రవారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఏపీ ఎస్ఎల్ఎస్ఎ) వారి ఆధ్వర్యంలో మరియు కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి సౌజన్యంతో 'ర్యాగింగ్ నిరోధకత' పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుమారి ఎమ్.విజయ రామేశ్వరి, జూనియర్ సివిల్ జడ్జ్, చైర్మన్, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, చీపురుపల్లి నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీనియర్స్ జూనియర్ విద్యార్థుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలి అని సూచించారు.అలాగే విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే జరిగే నష్టాలు వివరిస్తూ, ఏపీ ప్రొహిబిషన్ ర్యాగింగ్ యాక్ట్ -1997 వంటి చట్టాల ద్వారా కనీసం 6 నెలలు నుండి జీవితాంతం జైలుశిక్ష పడే చట్టాలు ఉన్నా యని తెలిపారు. మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలతో పాటు ర్యాగింగ్ చట్టాలపై విద్యార్థులకు వివరిస్తూ, కేసుల్లో ఇరుక్కొని జీవితాలు నాశనం చేసుకోవద్దు అని సూచించారు. సందర్భంగా ఎల్.దామోదరరావు ఎస్ఐ గరివిడి మాట్లాడుతూ యూట్యూబ్, ఫేసుబుక్,ఇన్స్టాగ్రామ్ &టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా యాప్స్ ద్వారా మోసాలు భారిపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, ప్రైవేటు ఉద్యోగానికి కూడా పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ చాలా ముఖ్యమని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి. జాషువ జయప్రసాద్ మాట్లాడుతూ కాలేజీలో ర్యాగింగ్ నిరోధా నికి అనేక చర్యలు చేపట్టా మని వివరించారు. కార్యక్ర మంలో లోక్ అదాలత్ మెంబర్ బి.శ్రీదేవి, న్యాయ వాదులు డి.రఘుపతి నాయుడు, కె.త్రినాధరావు, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ,తదితర్లు పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం: జాతీయ లోక్ అదాలత్ సెప్టెంబర్ 9న నిర్వహించనున్నట్లు రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల లీగల్ సెల్ కమిటీ చైర్మన్ ఎస్. దామోదర రావు తెలిపారు. రాజీ మార్గం ద్వారా ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేటట్లు చూడాలని ఆయన పేర్కొన్నారు. శనివారం పార్వతీపురం కోర్టు భవనంలో పోలీస్ అధికారులు, బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు, సంబంధిత శాఖల అధికారులతో జాతీయ లోక్ అదాలత్ పై సమావేశం ఏర్పాటు చేసారు. లిటిగేషన్ కేసులు తక్కువగా ఉన్న చోట ప్రజల జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయన్నారు. పోలీస్ స్టేషన్లు, శాఖలు వారీగాను కేసులను గుర్తించి సామరస్యంగా పరిష్కరించినట్లయితే ప్రశాంతంగా జీవించే అవకాశం కల్పించిన వారవుతారన్నారు. ఎక్కువ పెండింగ్ కేసులు ఉన్నచోట అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కక్షిదారులు లోక్ అదాలత్ ముందుకువచ్చి రాజీపడి కేసులను పరిష్కరించుకోవాలని, డబ్బును, సమయాన్ని వృదా చేయకుండా రాజీపడి ప్రశాంతంగా జీవించాలన్నారు. లోక్ ఆదాలత్ ద్వారా కేసులు సత్వరమే పరిష్కారం అవుతాయన్నారు. సాంకేతికత పెరుగుతున్నా కేసులు సంఖ్య, భారం ఎక్కువ అవుతుందని, చిన్న చిన్న తగాదాలు కూడా కోర్టులకు వస్తున్నాయన్నారు. లోక్ అదాలత్ ఆవశ్యకతను సోషల్ వర్కర్లు వివరించాలని సూచించారు. రైతులు కష్టపడి పంట పండిస్తేనే ఆహారం లభిస్తుందని, వారిపట్ల ఉదారత చూపించి విరివిగా రుణాలు అందజేయాలన్నారు. లిటిగేషన్ కేసులు తక్కువగా ఉండటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కక్షిదారులలో కక్ష, కసి అనేవి కొద్ది రోజులు మాత్రమే ఉంటాయని ఆయన అభిప్రాయ పడ్డారు. పోలీస్ అధికారులను, బ్యాంకు అధికారులను పెండింగ్ కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.రమేష్, అడిషనల్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ శ్రీమతి డి.సౌజన్య, బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాసరావు, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ ఎం.రవిశంకర్ ప్రసాద్, ఎల్డిఎం జె.ఎల్.ఎన్. మూర్తి, పోలీస్ అధికారులు, ఎస్ఐలు ఎస్. షణ్ముఖరావు, ఎం .జగదీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ బొమ్మల చాటున నాటు సారా తరలింపు

- ద్విచక్ర వాహనం స్వాధీనం

-ఒకరు అరెస్టు,

మరో వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఒడిషా రాష్ట్రం నుండి ఆంధ్రా ప్రాంతానికి నాటు సారా రవాణా జరుగుతుందన్న సమాచారంతో పార్వతీపురం మండలం గోచెక్క గ్రామ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టి అనుమానంతో ఒడిషా రాష్ట్ర%శీ% కస్పవలస గ్రామం వైపు నుండి వస్తున్న వెదురు బుట్టలో ప్లాస్టిక్ ఆట బొమ్మలతో వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వెదురు బుట్ట(గరిశ)లో ఆట బొమ్మల్ను పక్కకు తొలగించి చూడగా 120 లీటర్ల నాటు సారా క్యానులలో కలదు.సదరు వాహనాన్ని సీజ్ చేసి 120 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర తెలిపారు. సదరు వ్యక్తి ఒడిషా రాష్ట్రం విక్రంపుర్ గ్రామానికి చెందిన పువ్వల దిలీప్ ఏ దీపక్ అను వ్యక్తి నాటు సారాను సాలూరు పట్టణానికి చెందిన గొర్లి . పవన్ కు సరఫరా చేస్తున్నట్లు తెలిపాడన్నారు.సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. సదరు వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలపడమైనది.ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో యస్ఐ రమణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాప్టో ఆధ్వర్యంలో మోకాళ్ళపై నిరసన

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా ప్యాప్టో ఆధార్యంలో స్థానిక డిఈఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల 3 నెలల జీతాలు చెల్లించాలని, పని సర్దుబాటును రద్దు చేయాలని, జీఓ నెం: 117 ను రద్దు చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని కోరుతూ శనివారం ఉపాధ్యాయులు మోకాళ్ళతో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి హెచ్ఎంల సంఘం జిల్లా అధ్యక్షులు పిసిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బదిలీలు జూన్ నెలలో జరిగాయని, బదిలీలు జరిగిన ఉపాధ్యాయులకు 3 నెలల నుండి జీతాలు చెల్లించక పోవడం అన్యాయమని అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మురళీమోహన్ రావు మాట్లాడుతూ పని సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను వేదిస్తున్నారని, మానసికంగా హింసిస్తున్నారని, సరిగ్గా భోదన జరగకుండా ప్రభుత్వం కుట్రపన్నుతుందని అన్నారు. ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలకృష్ణ మాట్లాడుతూ విద్యారంగాన్ని నాశనం చేస్తున్న జీవో నెం: 117 ను వెంటనే రద్దు చేయాలని అన్నారు. సాప్ నాయకులు గోవిందరావు మాట్లాడుతూ జగన్ ఇచ్చిన హామీని నెరవేర్చి సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్దరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్. రమేష్, ఎపిటిఎఫ్ నాయకులు ఆర్. అప్పలనాయుడు, ఎం. శివున్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాఫ్టో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాలు కలసి ఫ్యాప్టో గా ఏర్పడి శనివారం జిల్లా కేంద్రంలో నిరశన వ్యక్తం చేశారు.ప్రస్తుతం జరుపుతున్న పనిసర్దుబాటును నిలిపివేయాలని,ఇటీవల బదిలీలు,పదోన్నతులు పొందిన వారి జీతాలను చెల్లించాలని, జి ఓ 117 ఉత్తర్వులను రద్దుచేసి ప్రభుత్వ పాఠశాలలను బ్రతికించుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. ప్రేమకుమార్ ద్వారా విద్యా శాఖ కమీషనర్ గారికి మెమొరాండం సమర్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు బాలకృష్ణ, మురళీ, శ్రీనివాస్, గోవింద్, కూర్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

విశాలాంధ-మక్కువ: మండలంలో సీపీఎం పార్టీ సభ్యులు, సానుభూతి పరులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారంలో కి వచ్చిన నుండి ప్రజావ్యతిరేక విధానాలను అవలభింస్తుందని అన్నారు. జి.ఎస్.టి వేసి ప్రజలకు భారాలు వేస్తున్నారని, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచు తున్నారని, రైతులు పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదని, రైతు కొనే వస్తువులకు ధరలు విపరీతంగా పెంచుతున్నారని ,వ్యవసాయాన్ని కార్పొరేట్ పెట్టు బడి దారులు అదానీ అంబానీలకు అప్పచెప్పడానికి నల్ల చట్టాలు ను తీసుకు వచ్చారని అన్నారు, ప్రభుత్వ రంగసంస్థలు అన్నిటిని కారుచౌకగా కార్పొేంట్లు కు అమ్మివెస్తున్నారని అన్నారు, విశాఖ స్టీల్‌ప్లాంట్ ను ప్రవేటికరణ చేయడానికి చూస్తున్నారని అన్నారు, బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మన రాష్ట్రం లో టి డిపి, వైసిపి, జనసేన పూర్తిగా మద్దత్తు ఇస్తున్నారన్నారు. ఈ విధానాలకు వ్యతిరేఖంగా పోరాడాలని పిలుపునిచ్చారు అనంతరం సిపిఎం మండల కన్వీనింగ్ కమిటీ వేశారు కన్వీనర్ గా తాదంగి ప్రభాకర్, సభ్యులు గా పిట్టల సీతారాం, కొండ గొర్రె ఆనంద్, అల్లు ఆదినారాయణ, సొండి గౌరమ్మ, దాడి సింహాచలం ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగు నాయుడు, వి ఇందిరా పాల్గొన్నారు.

డా వైయస్ఆర్ కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు

అవ్వ తాతలకు కళ్లద్దాలు పంపిణీ

విశాలాంధ్ర-కొమరాడ: డా.వై.ఎస్. ఆర్. కంటి వెలుగు (అవ్వ తాత లకు) నేత్ర పరీక్షలు లో భాగంగా శనివారం కొమరాడ మండలం లోని విక్రంపురం సచివాలయం పరిధిలో వున్న 60 నుండి ఆ పై బడిన వయస్సు గల వృద్దులకు గతంలో నేత్ర పరీక్షలు చేయించు కోని వారికి కంటివైద్య శిబిరం నిర్వహించి వృద్దులకు నేత్ర పరీక్షలు చేసినట్లు జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు.ఈ కార్య క్రమం లో భాగంగా నేత్ర పరీక్షలు నిర్వహించి 6 మందికి కళ్లజోళ్లు, 5 మందికి కేటరాక్ట్ శస్త్ర చికిత్స కోసం గుర్తించి, వారికి రిఫరల్ చేసినట్లు ఇంకొంత మందికి సాధారణ చికిత్స చేసినట్లు తెలిపారు.ఈ నేత్ర పరీక్షలు లో కళ్ళ జో ల్లు అవసరం అయిన వారికి ఉచితంగా కళ్లజోళు ,, శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం పంపిస్తున్నట్లు ,చికిత్స లు అవసరం అయిన వారికి ఉచితంగా మందులు అందించినట్లు నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు.గతంలో నేత్ర పరీక్షలు నిర్వహించి కళ్ల జోళ్లు అవసరం అని గుర్తించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగన్నాథం చేతుల మీదుగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ నేత్ర వైద్య శిబిరం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా జగన్నాధ రావు పర్యవేక్షించారు. రోగులకు కంటి చూపు నివారణకు పలు సూచనలు చేశారు.జిల్లా అంధత్వ నివారణ అధికారి డా సుకుమార్ బాబు కంటి వెలుగు కార్యక్రమం లో అవ్వ తాత లకు కంటి చూపు కాపాడు కోవాలని కోరారు. ఈ కార్య క్రమం లో సామాజిక ఆరోగ్య అధికారి నేత్ర వైద్య సహాయకులు చామంతి, మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పనుకువలస వార్డు మెంబర్‌గా వైకాపా అభ్యర్థి

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో గల పనుకువలస పంచాయతీలో ఏడవ వార్డు కు సంబంధించి శనివారం ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన రొయ్య సీతాలక్ష్మికి 130 ఓట్లు రాగా టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన సొగట శకుంతలకు 19 ఓట్లు లభించాయి. సీతాలక్ష్మి గెలుపుతో పనుకోవలసి గ్రామంలో వైసీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు మండలంలో గల వైకాపా నాయకులు శీతాలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పాచిపెంట ఎస్సై ప్రకృతి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు ఎంపీడీవో పార్వతి పర్యవేక్షణలో ఎన్నికలు ప్రశాంతంగా ముగించడంతో అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.

గడప గడపకు పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్/సాలూరు రూరల్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని, పూర్తయిన ప్రాధాన్యత భవనాలను వెంటనే అప్పగించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్ మండల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు. ప్రాధాన్యత భవనాలు, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులు నిర్మాణ పరిస్థితులపై సాలూరు, పాచిపెంట మండలాల ఇంజనీర్లతో సాలూరు మండల పరిషత్‌కార్యాలయంలోసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తయిన భవనాలలో జరుగుతున్న పనుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్మాణాలు పూర్తి చేసుకున్న భవనాలను పది రోజులలో అప్పగించాలని ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులు అన్నింటినీ పూర్తి చేయాలన్నారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లులను అప్లోడ్ చేయాలని తెలిపారు. పనులు పూర్తి చేసి బిల్లులు సమర్పించిన వారికి సకాలంలో పేమెంట్స్ జరుగుతున్నాయని, కావున సకాలంలో పనులు పూర్తిచేసి బిల్లులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి రెడ్డి సురేష్,ఎంపిడిఓ రమాదేవి, మండల ఇంజనీరింగ్ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం



విశాలాంధ్ర-సీతానగరం: మండల పరిషత్ కార్యాలయం లో గ్రామ పంచాయతీ కార్యదర్శిలతో ఈఓపిఆర్డీ వర్మ శనివారం సమావేశాన్ని నిర్వహించారు.ముందుగా నామట్టి- నాదేశం వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా పంచాయతీల నుండి సేకరించిన మట్టిని మండల కేంద్రంలో ఒక కలశంలో వేసి జిల్లా పరిషత్ కార్యాలయం నకు పంపించాలని ఆదేశించారు. వర్షాల కారణంగా గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ మందులు పిచికారీ చేయాలని కార్యదర్శులను కోరారు.15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగం చేయుటకు ఆన్లైన్ లో మొదట ప్రియా నీ ఖాతాలు త్వరగా ముగించాలని పెండింగ్ లోవున్న కార్యదర్శులకు వివరించారు. కార్యక్రమంలో పలు పంచాయతీల గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

వరిగట్లపై బహుళ పంటల సాగును చేపట్టాలి

ప్రకృతి వ్యవసాయ రీజనల్ అధికారి హేమసుందర్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: వరి పంట సాగు చేస్తున్న రైతులు గట్లపై బంతి, కంది, చిక్కుడు, బెండ వంటి బహుళ వంట వేయడంతో పాటు పసుపు త్రిస్టార్ పళ్ళాలు, జీవా మృతం కవర్లు ఏర్పాటు చేసుకోవాలని, దీంతో వరిని ఆశించి నష్టం చేసే పురుగులు, చీడపీడల బెడద చాలా వరకు తగ్గుతుందని ప్రకృతి వ్యవసాయ రీజనల్ అధికారి జి.హేమసుందర్ సూచించారు. ఎస్.కోట మండలంలోని వినాయకపల్లి క్లస్టర్ పరిధిలో జి.హేమసుందర్ పర్యటన చేసి వరి క్షేత్రాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్2ఎస్ కాంపాక్ట్ మోడల్ బ్లాక్ ఏర్పాటు కోసం గట్లపై బంతి, కంది, చిక్కుడు, బెండ బహుళ పంటలు సాగు, పసుపు త్రి స్టార్ పళ్ళాలు, జీవామృతం కవర్లు పెట్టుకోవాలని రైతులకు పిలుపు నిచ్చారు. ప్రకృతి వనరుల కేంద్రంలో వృద్ధి ద్రావణంల తయారు వంటివి రైతులకు సరఫరా చేయాలని ఆదేశించారు. పీఎండీఎస్ నవధాన్యాలు సాగు చేసిన రైతులు నెల ఆరోగ్యం బాగుందని తెలిపారు. ప్రకృతి రీజనల్ వ్యవసాయాధికారి వెంట ప్రకృతి వనరుల కేంద్ర సిబ్బంది ఉన్నారు.

కన్సల్టెంట్ పబ్లిక్ హెల్త్ పోస్ట్ భర్తీకి చర్యలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం: జిల్లాలో కన్సల్టెంట్ పబ్లిక్ హెల్త్ పోస్ట్ ను కాంట్రాక్ట్ కమ్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. జగన్నాథం రావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో కన్సల్టెంట్ పబ్లిక్ హెల్త్ పోస్ట్ భర్తీ చేయుటకు ఆరోగ్య శాఖ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారని ఆయన చెప్పారు.మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ద్వారా భర్తీ జరుగుతుందని ఆయన వివరించారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులను పార్వతీపురం మన్యం వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసి, ఈ నెల 21 నుండి 28వ తేదీలోగా పార్వతీపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అన్ని ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుకు జత చేసి ఈ నెల 28వ తేది సాయంత్రం 5 గంటల లోగా సమర్పించాలని ఆయన వివరించారు. ఈ నియామకానికి సంబంధించిన ఖాళీలు, అర్హత నిబంధనలలో మార్పులు, చేర్పులు చేయుటకు, లేదా ఎటువంటి కారణాలు చూపకుండానే రద్దు చేయుటకు, లేదా ఇతర నిర్ణయాలు తీసుకొనుటకు ఎంపిక కమిటీకి పూర్తి అధికారం ఉందని ఆయన అన్నారు.

స్కిల్ కాలేజీలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో ఐటి,టూరిజం అండ్ హాస్పిటాలిటీ,రంగంలోని వివిధ విభాగాల్లో పార్వతీపురం మన్యం జిల్లా స్కిల్ కాలేజ్ లో శిక్షణ ఇవ్వడం కొరకు ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఉరిటి సాయికుమార్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు డీడీయూజీకేవై, సీడాప్, ఏపీఎస్ఎస్ డీసీ ఆధ్వర్యంలో నాలుగు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. వసతి, భోజనంతో పాటు ఉచితంగా మెటీరియల్స్ అందజేస్తామన్నారు. తరగతులు పూర్తయ్యాక ఉపాధి ఇవ్వడం జరుగతుందన్నారు.మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, సివిల్, ఆటోమోటివ్ అండ్ ఏరోస్పేస్ లో బి.టెక్, డిప్లొమా విభాగాల్లో 2020, 2021,2022 సంవత్సరాల్లో ఉత్తీర్ణత సాధించి, 18 నుంచి 23 ఏళ్ల వయసుగల యువకులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు సంబంధిత విద్యార్హత పత్రాలతో యూత్ ట్రైనింగ్ సెంటర్ సీతంపేట కేంద్రానికి రావాలని కోరారు.మరిన్ని వివరములు కొరకు 7032060773 నెంబర్ నీ సంప్రదించాలన్నారు.

సంగమేశ్వరుని దర్శించుకున్న డిఎస్పీ

విశాలాంధ్ర-వంగర : పవిత్ర పుణ్యక్షేత్రం సంగమేశ్వర స్వామి వారిని చీపురుపల్లి డిఎస్పీ శ్రీనివాస చక్రవర్తి దర్శించుకున్నారు.శనివారం మండలంలో ఓనె అగ్రహారం, లక్ష్మింపేట గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల పోలింగ్,అంతే కాకుండా రుషింగి గ్రామ పంచాయతీలో వార్డు సభ్యుని ఎన్నికల సుపరిశీలనకు వచ్చిన ఆయన పోలింగ్ పూర్త యిన అనంతరం సం గాం లో గల సంగమేశ్వరుని దర్శించుకున్నారు. ఈయనతో ఆలయ ప్రధానఅర్చకులు సిద్దాంతం గణపతి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మన్యం జిల్లాలో ముగిసిన ఉపఎన్నిక పోలింగ్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలో పంచాయతీ ఉపఎన్నికల పోలింగ్ పూర్తయిందని 77.63శాతం పోలింగ్ నమోదు జరిగిందని అధికారులు తెలిపారు.కురుపాం మండలం గుమ్మ గ్రామంలో 937 ఓట్లు పోలై 77.9శాతం,జియ్యమ్మవలస మండలం కొండచిలకాం గ్రామంలో 97 ఓట్లు పోలై 74శాతం,పాచిపెంట మండలం పనుకువలస గ్రామంలో 153 ఓట్లు పొలై 78శాతం పోలింగ్ జరిగిందన్నారు.జిల్లా వ్యాప్తంగా 1187 ఓట్లు పొలయ్యాయని77.63 శాతం నమోదు జరిగిందన్నారు.

రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలి

సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మహారాజన్

విశాలాంధ్ర- గజపతి నగరం: రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని గజపతినగరం సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కే మహారాజన్ అన్నారు మండలంలోని కొనిస గ్రామంలో జరుగుతున్న ఈ క్రాప్ పద్ధతిని శుక్రవారం సాయంత్రం ఆయన పరిశీలించారు పంటవేసిన ప్రతి రైతు ఈక్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏవోలు గోవిందమ్మ సిహెచ్ ధనలక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సదస్సును జయప్రదం చేయాలి

విశాలాంధ్ర -నెల్లిమర్ల: విజయవాడలో ఈనెల 27న ఏఐటియుసి, ఇఫ్టూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంగన్వాడీ అండ్ హెల్పర్స్ సంఘం సదస్సును జయప్రదం చేయాలని ఎఐటియుసి నాయకులు తాళాడ సన్నిబాబు, ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షులు కాళ్ల అప్పలసూరి కోరారు. నెల్లిమర్ల అమరవీరుల భవనం వద్ద సదస్సు గోడపత్రికను శనివారం విడుదల చేశారు. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు రూ. 27000 వేతనం, హెల్ప ర్స్ కి కనీస వేతనం రూ.14650 ఇవ్వాలని కోరారు.

ఘనంగా పోటో గ్రఫీ డే...రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ

విశాలాంధ్ర-కురుపాం : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్లంతా ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు మద్ది సుధాకరరావు, రామారావు, మన్మథరావు, జి. శివ, ప్రసాద్, వైద్యాధికారి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంపై నిందలు మోపుతున్న టీడీపీ

ఇండస్ట్రియల్ పాలసీ నిబంధనలమేరే భూ కేటాయింపులు

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం : తెలుగుదేశం నాయకులు ఏదో విధంగా ప్రభుత్వంపై నిందలు వేయాలని చూస్తున్నారని కానీ ఈ ప్రాంత అభివృద్ధికి అందరూ కలిసి రావాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ మూతపడిన నేపథ్యంలో మేము రైతుల తరఫున వారి బకాయిలపై పోరాటం చేసాము తప్ప పరిశ్రమని తెరవాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేయలేదని ఎందుకంటే కాలానికి అనుగుణంగా పరిశ్రమలు అభివృద్ధి చెందితేనే వాటిని నడపడం సాధ్యమవుతుందని లేదంటే ఇలాంటి పరిస్థితులు తప్పవని గతంలో నెల్లిమర్ల జూట్ ఫ్యాక్టరీలు ఇదేవిధంగా ముడి సరుకులు లేక మూతపడిందన్న విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు కిమిడి నాగార్జున రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబ సభ్యులకు బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో భూములు కేటాయింపులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా చిన్న శ్రీను ఖండించారు. ముందుగా నేడు అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పాత్రికేయులకు ఫోటోగ్రఫీ మిత్రులకు అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారికి అభినందనలు తెలియజేశారు. ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పాలసీ నిబంధనలు మేరకే ఎవరికైనా భూ కేటాయింపులు జరుగుతాయని కావాలంటే తాము ఏ పరిశ్రామికవేత్తని తీసుకొచ్చిన నిర్దేశించిన ధర కంటే తక్కువగానే ప్రభుత్వంతో మాట్లాడి భూములు కేటాయింపులు చేస్తామని స్పష్టం చేశారు.ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి జరగాలని దాని కోసం ఈ ప్రభుత్వం ఈ ప్రాంత నాయకత్వం కట్టుబడి ఉన్నామని అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి కళా వెంకట్రావు కుమారుడికి సుమారు 10 ఎకరాలు రెవెన్యూ భూములు ప్రభుత్వం కట్టబెట్టిన విధానంపై మీరు మాట్లాడగలరా అని ప్రశ్నిస్తూ.. ఆ భూముల్లో ఎటువంటి నిర్మాణాలు జరగని నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తీసుకునే ప్రక్రియలో వారు కోర్టును ఎందుకు ఆశ్రయించారని ప్రశ్నించారు.

డా వైయస్ఆర్ కంటి వెలుగులో నేత్ర పరీక్షలు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగన్నాథ రావు

విశాలాంధ్ర -పార్వతీపురం/ కొమరాడ: డా.వై.ఎస్. ఆర్. కంటి వెలుగు (అవ్వ తాతలకు) నేత్ర పరీక్షలలో భాగంగా కొమరాడ మండలంలోని విక్రంపురం సచివాలయం పరిధిలో వున్న 60 నుండి ఆపైబడిన వయస్సుగల వృద్ధులకు గతంలో నేత్ర పరీక్షలు చేయించుకోని వారికి మరల శనివారంనాడు కంటివైద్య శిబిరం నిర్వహించా మని జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి డాక్టర్ బి.జగన్నాథరావు, జిల్లా నేత్ర వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు రెడ్డి పిలుపునిచ్చారు.వృద్ధులకు శనివారం నాడు నేత్ర పరక్షలు చేసినట్లు జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు.ఈ కార్య క్రమంలో భాగంగా నేత్ర పరీక్షలు నిర్వహించి 6 మందికి కళ్లజోళ్లు, 5,,మందికి కేటరాక్ట్ శస్త్ర చికిత్స కోసం గుర్తించి, వారికి రిఫరల్ చేసినట్లు ఇంకొంత మందికి సాధారణ చికిత్స చేసినట్లు తెలిపారు.ఈ నేత్రపరీక్షలలో కళ్ళ జోల్లు అవసరమయిన వారికి ఉచితంగా కళ్లజోళ్లు, శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం పంపిస్తున్నట్లు ,చికిత్స లు అవసరం అయిన వారికి ఉచితంగా మందులు అందించినట్లు నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు.గతంలో నేత్ర పరీక్షలు నిర్వహించి కళ్ల జోళ్లు అవసరం అని గుర్తించిన వారికీ ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చేతుల మీదుగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ నేత్ర వైద్య శిబిరం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా జగన్నాథ రావు పర్యవేక్షించారు. రోగులకు కంటి చూపు నివారణకు పలు సూచనలు చేశారు.జిల్లా అంధత్వ నివారణ అధికారి డా సుకుమార్ బాబు కంటి వెలుగు కార్యక్రమం లో అవ్వ తాత లకు కంటి చూపు కాపాడు కోవాలని కోరారు. ఈ కార్య క్రమం లో సామాజిక ఆరోగ్య అధికారి నేత్ర వైద్య సహాయకులు చామంతి, మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గడప గడపకు పనులు వేగవంతం చేయాలి

ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి విష్ణుచరణ్

విశాలాంధ్ర-పార్వతీపురం/సాలూరు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని, పూర్తయిన ప్రాధాన్యత భవనాలను వెంటనే అప్పగించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ మండల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యత భవనాలు, గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులు నిర్మాణ పరిస్థితులపై సాలూరు, పాచిపెంట మండలాల ఇంజనీర్లతో సాలూరు మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తయిన భవనాలలో జరుగుతున్న పనుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్మాణాలు పూర్తి చేసుకున్న భవనాలను పది రోజులలో అప్పగించాలని ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులన్నింటినీ పూర్తి చేయాలని, పనులు ప్రారంభం కాని చోట్ల వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లులను అప్లోడ్ చేయాలని తెలిపారు. పనులు పూర్తి చేసి బిల్లులు సమర్పించిన వారికి సకాలంలో పేమెంట్స్ జరుగుతున్నాయని, కావున సకాలంలో పనులు పూర్తిచేసి బిల్లులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఇంజనీరింగ్ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కిమిడి నాగార్జున జన్మదిన వేడుకలు

-అభిమానులు పలు సేవా కార్యక్రమాలు

-ట్వీటర్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన అధినేత చంద్రబాబు

విశాలాంధ్ర-చీపురుపల్లి: విజయ నగరం జిల్లా టిడిపి అధ్యక్షులు, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, యువనేత కిమిడి నాగార్జున జన్మదిన వేడుకలు శనివారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా నలుమూలల నుంచి నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత చీపురుపల్లిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున అభిమానులు ర్యాలీగా కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిమానుల సమక్షంలో నాగార్జున తన నివాసం వద్ద కేకు కట్ చేసి పంచిపెట్టారు. ఇంతమంది కుటుంబ సభ్యులను సంపాదించుకోవడం తన అదృష్టంగా పేర్కొన్నారు. నాగార్జునను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జిల్లాలో ఉన్న మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, పైల బలరాం, వెన్నె సన్యాసి నాయుడు, చనమల మహేశ్వర రావు, సారేపాక సురేష్ బాబు, దన్నాన రామచంద్రుడు, తాడ్డి సన్యాసినాయుడు, రెడ్డి గోవింద, ముల్లు రమణ,కంది మురళి నాయుడు, నెల్లిమర్ల నియోజకవర్గ నాయకులు కంది చంద్రశేఖర్, కడగల ఆనంద్, గేదెల రాజారావు,బొబ్బిలి నియోజకవర్గ నాయకులు అల్లాడ భాస్కరరావు, గెంబలి శ్రీనివాసరావు, సుంకరి రమేష్, పతివాడ తమ్మి నాయుడు, కిమిడి అశోక్, కుమరాపు రవి, కుర్మారావు, విజ్జి ప్రసాద్, చంటి రాజు, తదితరులున్నారు.

భగీరథిపురం లో కొలువైన సమస్యలు. పట్టించుకోని అధికారులు, పాలకులు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలం లో కొండ లావేరు పంచాయతీ, మధుర గ్రామమైన భగీరథపురం లో సమస్యలు రాజ్యమేలు తున్నాయి. గ్రామంలో అనేక సమస్యలు కొలువవ్వటం ప్రజలు కు ఇక్కట్లు తప్పడం లేదు ప్రభుత్వం లక్షలాది రూపాయలు కేటాయించి నప్పటికీ ఇక్కడ అభివృద్ధి అందని ద్రాక్ష లాగా మారింది. గ్రామంలో ఎక్కడ చూసినా పారిశుధ్యం అధ్వానమే. ఎక్కడికి కక్కడ చెత్త పేరుకుపోవడం. పారిశుద్ద్యం అధ్వానంగా ఉన్న పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. అలాగే పాఠశాలకు స్థితి లేకపోవడం, విద్యార్థుల భోజనం ఇంటి దగ్గరే వండుకోవలసి వస్తుంది.పాఠశాల ముందు బురద మట్టి వలన వర్షాకాలంలో పిల్లల బురదలో పడుతున్నారు. అయినా పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. విద్యార్థులకు మంచినీరు లేక బురదలో ఉన్న చేతి బోరు నీరు త్రాగడం జరుగుతుంది. కనీసం అధికారులు కానీ పాలకుల గాని పట్టించుకునే పాపాన పోలేదు, రోగుల వైద్య నిమిత్తం పి హెచ్ సి కి వెళ్లాలంటే కనీసం 12 కిలోమీటర్లు ఉంటుంది. కానీ పంచాయతీలో ఎటువంటి బస్సు సౌకర్యం లేకపోవడం. ప్రజలు చాలా ఇక్కట్లు గురవుతున్నారు. ఇప్పటికైనా గ్రామంలో నెలకొన్న సమస్యలు పాలకులు దృష్టి సారించాలని గ్రామస్తులు పలువురు కోరుతున్నారు.

గిరి గ్రామ రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: గిరిజన గ్రామ రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు చేపట్టడం జరిగిందని ఆ ప్రణాళికల ప్రకారమే రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి.జోగారావు అన్నారు.శనివారం టోంకి బీటీ ప్రధాన రహదారి నుంచి బొడ్డవలస గ్రామానికి వెళ్ళే మట్టి రోడ్డుపై నూతన సీసీ రోడ్డు నిర్మాణం కొరకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి కె పట్టణం పంచాయతీ, బొడ్డవలస గిరిజన గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారిపై 850 మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు 1.21కోట్ల రూపాయలు సిఆర్ఆర్ గ్రాంట్ సహాయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతున్నదని గతంలో ఈ గ్రామ ప్రజలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిన సమయంలో హామీ ఇవ్వడం జరిగినదో ఇచ్చిన హామీ మేరకు సకాలంలో ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించడమే కాకుండా అతిత్వరగా నిర్మాణం పూర్తి చేయించి ప్రజలకు అందివ్వడం కూడా జరుగుతుందని తెలిపారు. మన ప్రభుత్వం వచ్చాక ప్రతీ గ్రామానికి పక్కా రహదారి నిర్మాణం చేపట్టి అన్ని గ్రామాలను కూడా మండల కేంద్రానికి అనుసంధానం చేయడం జరిగినది అని తద్వారా ప్రతీ గ్రామం కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇదే కాకుండా గ్రామాలలో అవసరం అయిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండల పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పిఆర్ ప్రాజెక్ట్ డిఈఈ, ఏఈ, స్థానిక ప్రజలు, గుత్తేదారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంజెపి గురుకుల పాఠశాలకి కంప్యూటర్లు వితరణ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల పట్టణ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు పలు కార్పొరేట్ సంస్థలు కంప్యూటర్లు, ప్రొజెక్టర్లు, వాటర్ డిస్పెన్సర్లను అందజేసాయి. విశాఖపట్నానికి చెందిన ఓషన్ నెట్వర్క్ ఎక్స్టెన్, రౌండ్ టేబుల్ వైజాగ్-77, వైజాగ్ లేడీస్ సర్కిల్-201 అనే సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీ ఎస్ ఆర్) కింద 10 కంప్యూటర్లు, 4 ప్రొజెక్టర్లు, రెండు వాటర్ డిస్పెన్సర్లను విద్యాలయానికి సమకూర్చాయి. పాఠశాల కార్యాలయంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కేబీబీ రావుకు శనివారం అందజేసిన సందర్భంగా ఆయా సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పాఠశాలను దత్తత తీసుకుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. విద్యార్థులతో మాట్లాడి, వారికి అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డిజిటల్ క్లాస్‌రూమ్ ను ప్రిన్సిపాల్‌తో కలిసి ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన కంప్యూటర్లు, ప్రొజెక్టర్లు, వాటర్ డిస్పెన్సర్లు అందజేసినందుకు వారికి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఐహెచ్ఆర్ఎ జిల్లా ప్రతినిధిగా గౌరినాయుడు కొనసాగింపు

విశాలాంధ్ర-జామి: అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తలి గౌరినాయుడు ఏ ఐ హెచ్ ఆర్ ఏ నేషనల్ సెక్రటరీ మహమ్మద్ ఖలీద్ పాషా ఆధ్వర్యంలో శనివారం సంఘం వ్యవస్థాపకులు యం.యు.దువను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి దుస్సాలువతో సత్కరించారు. విజయనగరం జిల్లాలో గత ఆరు సంవత్సరాల నుండి పేద ప్రజల పక్షాన అండగా నిలుస్తూ, ప్రజల సమస్యల పట్ల అంకితభావంతో పనిచేస్తూ,అఖిల భారత మానవ హక్కుల సంఘం తరపున గౌరి నాయుడుమంచి గుర్తింపు పొందడంతో సంఘంలో నిరంతరాయంగా జిల్లా ప్రతినిధిగా కొనసాగిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో పాటుగా ప్రశంసా పత్రాన్ని అందజేసారు. పేద ప్రజలు పట్ల మానవ హక్కుల సంఘం తరపున భవిష్యత్తులో మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గౌరి నాయుడు మాట్లాడుతూ అఖిల భారత మానవ హక్కుల సంఘం తరపున తనపై మరింత బాధ్యతను అప్పగించినందుకు ఏఐహెచ్ఆర్ఏ పునర్ వ్యవస్థాపకులు యం యు దువకు, అలాగే నేషనల్ సెక్రటరీ ఖలీద్ పాషాకు ధన్యవాదాలు తెలిపారు.

స్థానిక సమస్యలపై ఆరా .. అధికారులకు సూచన

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: నగరంలోని 50, 42 డివిజన్లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జిలు కోలగట్ల కృష్ణారావు, డాక్టర్ వి.ఎస్ ప్రసాద్, తమ్మన్న శెట్టి పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల వివరాలను వెల్లడి చేస్తూ ప్రజా మద్దతును కోరారు. సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరోసారి ఆశీస్సులు అందించాలని కోరారు. స్థానిక సమస్యల పైన ఆరా తీస్తూ వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తమ్మన్న శెట్టి ,డాక్టర్ వి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పాలన ప్రజా రంజకంగా సాగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా అవినీతి రహితంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా చూస్తున్నారన్నారు. అవి సక్రమంగా పొందారా లేదా అన్న విషయాన్ని గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో తెలుసుకుంటూ నూతన విధానానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ పథకాన్ని అందిస్తూ పార్టీలకు, వర్గాలకు, రాజకీయాలకతీతంగా పథకాలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మరింత మందికి మంచి జరగాలంటే ప్రభుత్వ పథకాలు నేరుగా పొందాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. స్థానికంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నగరాభివృద్ధికి కార్పొరేషన్ తగ్గట్టుగా చేపడుతున్నారన్నారు. ప్రధాన జంక్షన్లను అభివృద్ధి చేస్తూ, పార్కులు, రహదారులు, చెరువులు వంటి అనేక అభివృద్ధి పనులు నిరాటంకంగా చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు పిన్నింటి కళావతి, పట్టా ఆదిలక్ష్మి, సూర్యనారాయణ, కనకల నాగవల్లి, కంటుభుక్త తవిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

అంట్లవార- లింగాపురం రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

దిష్టిబొమ్మల శిలాఫలకం

నరకాన్ని చూస్తున్న గ్రామస్తులు ప్రయాణికులు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో అంట్లవార-లింగాపురం రోడ్డుకు మోక్షం ఎప్పుడు వస్తుందని ఆ గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఎదురు చూస్తున్నామని అంటున్నారు. నిత్యం ఈ రోడ్డు కుండా ప్రయాణించాలంటే నరకం చూస్తున్నామని, ఎప్పుడు ఏ ప్రమాదానికి గురవు తున్నామోనని భయాందోళన చెందుతున్నారు. ఈ రోడ్డుకు స్థానిక ఎమ్మెల్యేశంబంగి. వెంకట చిన్నప్ప నాయుడు13-10-2022 తేదీన శంకుస్థాపన చేశారు. అయితే తెర్లాం- బొబ్బిలి ఆర్ అండ్ బి రోడ్ నుండి సుమారు నాలుగు కిలోమీటర్లు లింగాపురం- అంట్లవారా రోడ్డుకు గాను 170 లక్షలు ఏఎంసీ నిధుల నుండి అయినట్లు అప్పట్లో మరమ్మతుల కింద మంజూరైనట్లు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి పది నెలలు అయినప్పటికీ పనులు ప్రారంభించలేదని స్థానిక ఎమ్మెల్యే ఈ రోడ్డు నిర్మాణంపై దృష్టిసారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఏ ఈ నాయుడు వివరణ:- త్వరలో పనులు ప్రారంభిస్తామని ఆయన వివరణ ఇచ్చారు.

టిడిపి తోనే అభివృద్ధి నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట: శిలగాం పంచాయతీలో పాలకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి గ్రామలలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి మ్యానిఫెస్టో వివరిస్తున్న జయకృష్ణ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలియపరిచారు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.దేశ రాజకీయాల్లో ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇవ్వగల ఏకైక వ్యక్తి చంద్రబాబు అని పాలకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ అన్నారు.అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా చంద్రబాబు మ్యానిఫెస్టో ప్రకటించారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక చంద్రరావు,ఐటీడీపి కోఆర్డినేటర్ హిమరక పవన్,నిమ్మక చంద్రశేఖర్,తోయిక సంతు,తోయిక వెంకటేష్,తోయిక ప్రవీణ్,సవర కామేష్,సవర చిన్నారావు,సవర బాపాడు(వార్డ్ నెంబర్) సవర రమేష్,సవర సురేష్, సవర గణేష్,సవర అక్కరాజు,సవర సురేష్,సవర బంగారాజు,సవర భోగన్న కొలక రసులు,సవర కాంతరావు,సవర ఆనంద్, సవర లక్ష్మణ్ రావు,సవర సుధాకర్,సవరలక్ష్మణ్,సవర కిరణ్, సవర మనోజ్ కుమార్,సవర మోహన్,సవర రాజేష్,సవర గంగరావు,సవర మిన్నరావు,సవర ఏలీయా,సవర సుబ్బారావు,సవర ప్రసాద్ రావు,సవర మురళి,సవర హరి మరియు పంచాయతీ ముఖ్య నాయుకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టవిరుద్ధం.

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండల పరిధిలో గల వి కృష్ణాపురం గ్రామం లోశనివారం బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలియడంతో అంగన్వాడీ సిడిపిఓ నాగలక్ష్మి , సూపర్వైజర్ ధనలక్ష్మి ఆ గ్రామానికి వెళ్లి బాల్య వివాహాలు చేయడం చట్టవిరుద్ధం అని తెలియజేసి జి ఓ ఎమ్ ఎస్ నెంబర్ 13,2006 ప్రకారం బాల్య వివాహాలు 18 సంవత్సరాలలోపు అమ్మాయికి,21 సంవత్సరాలలోపు అబ్బాయికి వివాహం చేయకూడదని ఆలా చేసినట్లతే బాల్య వివాహం అవుతుందని .ఇటువంటి వివాహాలు ప్రోత్సహించిన, సహాయపడిన వారికీ బాల్య వివాహం నిరోధక చట్టం ప్రకారం 2 సంవత్సరాలు జైలు శిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమానా విధించబడును అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ, పంచాయతీ కార్యదర్శి, మహిళా పోలీస్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీ కి చెరొక సర్పంచ్ స్థానాలు కైవశం

విశాలాంధ్ర-వంగర : మండలంలో శనివారం నాడు రెండు గ్రామాల్లో జరిగిన సర్పంచ్ ఉపఎన్నికల్లో టీడీపీ,వైసీపి కి చెరొక సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించారు. లక్ష్మింపేటలో తెలుగు దేశం బలపర్చిన అవు సుజాత (కల్యాణి) తమ సమీప ప్రత్యర్థి వైసీపి బల పరిచిన అభ్యర్థి మాజీ సర్పంచ్ సతీమణి వాన నారాయణమ్మ 67 ఓట్లు తేడాతో ఓడిపోయారు. ఎన్నికల్లో తెలుగుదేశం బలపరిచిన అవు సుజా త కు లక్ష్మీపేట పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో టీ డీ పీ బలపరిచిన అభ్యర్థి ఆవుసుజాతకు(మంచం గుర్తు)269 ఓట్లు రాగా, సమీప వైసీపీ బలపరిచిన వాన నారాయణమ్మ కత్తెర కు 202 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లు బాటు కాలేదు. ఆరు ఓట్లు నోటా గుర్తుకు పడ్డాయి.దీంతో అవు సుజాత లక్ష్మింపే ట సర్పంచ్ గా ఎన్నికల అధికారి.ప్రకటించారు. అదేవిధంగా ఓనె అగ్రహారంలో వైసీపి బలపరిచిన కాంబోతు ల రుక్మిణి,తమ సమీప తెలుగు దేశం బలపరచిన మజ్జి గౌరీస్వరి 301ఓట్ల భారీ మెజార్టీ తో గెలుపొందారు.ఈ సరంచ్ గా కాంబోతుల రుక్మిణి గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఓనె అగ్ర గ్రహరంలో 403 ఓట్లుపోలవ్వగా వైసీపి బలపరిచిన అభ్యర్థికి 351 ఓట్లు రాగా,తెలుగుదేశం బల పరిచిన మజ్జి గౌరీస్వరికి కేవలం 50 ఓట్లు మాత్రమే పడ్డాయి. రెండు ఓట్లు నోటా గుర్తు కు పోలయ్యాయి.అంతే కాకుండా ఋషింగిలో రెండవ వార్డు కు జరిగిన ఎన్నికల్లో వైసీపీ, జనసేన మధ్య పోటీ జరగింది.ఈ పోటీల్లో జనసేన అభ్యర్థి పై వైసీపీ వార్డు అభ్యర్థి ఎలకల రాము 36 ఓట్లు మెజార్టీ తో ఆవార్డు ను దక్కించు కున్నారు. అయితే గతంలో లక్ష్మింపేట సర్పంచ్ గా వైసీపీ అభ్యర్థి వాన నారాయణ రావు గెలుపొందారు.ఆయన మధ్యలో మరణించటం తో ఉపఎన్నిక అని వార్యమైంది. శనివారం జరిగిన ఉపఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి అవు సుజాత ఈ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఓ నె అగ్రహారం సర్పంచ్"ఓ నె అగ్రహారం సర్పంచ్ గా గతంలో ఎన్నికైన సర్పంచ్ మరణానికి గురికావటం వల్ల,ఇపుడు ఉపఎన్నిక జరగగా వైసీపి సాను భూతి పరురాలు మరలా స్థానాన్ని దక్కించుకున్నారు. లక్ష్మిం పేట స్థానాన్ని తెలుగు దేశం బలపర్చిన అభ్యర్థి అవు సుజాత సర్పంచుగా గెలుపొందటంతో వంగర మండల టీడీపీ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మెన్ పైల వెంకట రమణ,రాజాం నియోజవర్గ టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంటపద్మ, రాజాం నియోజక వర్గ ఎస్.సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి, మాజీ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బెజ్జిపురపు త్రినాధులు, లెంకసింహాలు,"గెలుపొందిన సర్పంచ్ సోదరుడు గంటేడ అప్పల నాయుడు,తదితర దేశం నాయకులు అభినందించారు.ఈ ఎన్నికలు భారీబందో బస్తుమధ్య.ప్రశాంతంగా జరిగాయి.చీపురుపల్లి డిఎస్పీ శ్రీనివాస చక్రవర్తి అధ్యర్యంలో రాజాం రూరల్ సీఐ హెచ్.ఉపేంద్ర రావు,టౌన్ తదితర సీఐ లు,జనార్ధనరావు,లోకేశ్వరరావు తదితర ఎస్ ఐ లు మొత్తం 70 పై చిలుక సిబ్బంది తో ప్రశాంతంగా ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరిగాయి.

దోమల వల్ల వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర కన్సల్టెంట్ సాయికుమార్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : దోమల వలన మలేరియా, డెంగ్యూ తదితర జ్వరాలతో ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయని, లార్వా దశలోనే దోమల వ్యాప్తిని నిరోధించి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కన్సల్టెంట్ సాయికుమార్ పిలుపునిచ్చారు. ఎస్.కోట శివారు పుణ్యగిరి గ్రామంలో ఆగస్టు 20 దోమల దినోత్సవం పురస్కరించుకుని శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర కన్సల్టెంట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు పెరిగే అవకాశాలు లేకుండా ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని, ఖాళీ టైర్లు, కొబ్బరిబోండాలు, కుండలు, గోలాల్లో నీరు నిల్వలేకుండా, దోమల లార్వాలు పెరగకుండా చూడాలని, ఫ్రై డే..డ్రై డే కార్యక్రమం తప్పక పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంఓ డీవీ రమణ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, పర్యవేక్షకులు శ్రీనివాసరావు, రాజశేఖర్, ఎంపి శంకరరావు, ఎం ఎల్హెచ్పి సుశీల, ఏఎన్ఎం పార్వతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. కాగా ఎస్.కోట క్లస్టర్ లోని పుణ్యగిరితో పాటు ధర్మవరం, కేజీ పూడి, ఎల్.కోట, ఎస్సీ కాలనీ, వియ్యంపేట పీహెచ్సీ, మూసిరాం గ్రామాలను రాష్ట్ర కన్సల్టెంట్, ఏఎంఓ రమణ సందర్శించారు.

గిరిజన రైతులకు పంటలపై అవగాహన

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: మండలంలో స్థానిక ఎత్తు బ్రిడ్జి సమీపంలో గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీలో శనివారం అఖిలభారత సమన్వయ పరిశోధనా సంస్థ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థాలు అనకాపల్లి వారు సంయుక్తంగా అమలు చేస్తున్న గిరిజన ఉప ప్రణాళిక నూనె గింజలలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం గంగన్నదొరవలస. యుంగవాన్న వలస గ్రామాలకు చెందిన గిరిజన రైతులకు పరిశోధన సాహయ సంచాలకులు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అనకాపల్లి వారు డాక్టర్ జగన్నాథరావు మరియు ఈ కార్యక్రమం నిర్వాహకులు సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కేవీ రమణమూర్తి మరియు చెరుకు తోటలు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆదిలక్ష్మి డిఎండబ్ల్యూఎస్ సీఈఓ ఎల్ శాంతి లు కలిసి గిరిజన రైతులకు పలు పంటలు సాగుపై అవగాహన కల్పించారు దీనిలో భాగంగా గిరిజన రైతులకు రబీ సీజన్లోగతంలో నువ్వులు విత్తనాలు వర్మి కంపోస్టు ట్రైకోడెర్మా వేప నూనె తదితర వ్యవసాయ ఉపకరణాలు ఇచ్చినట్లు విలేకరులకు వారు తెలిపారు పంట కోత అనంతరం పరిజ్ఞానం కొరకు ఈ కార్యక్రమంలో టఆర్పఆన్లు .మినీ నూనె తయారీ యంత్రాలు పై అవగాహన కల్పించి వారికి అవి పంపిణీ చేసినట్లు సీఈవో శాంతి తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు బాడంగి మరియు సాలూరు మండలాల రైతులు పాల్గొన్నారు.

బిందు, తుంపర్ల సేద్య విధానం లాభదాయకం

ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : బిందు, తుంపర సేద్యం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంట సాగు చేయవచ్చునని ఏపీఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎన్.వి లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ముషిడిపల్లి గ్రామంలోని రైతు అయిన గార్లపాటి సత్యసాయికి రాయితీపై అందించిన తుంపర సేద్యం యూనిట్ ను శనివారం ఆయన పరిశీలించారు. మెట్ట ప్రాంతంలో పంటల సాగుకు బిందు, తుంపర్ల సూక్ష్మ సేంద్రియ విధానాలు లాభదాయకమని ఆయన తెలియజేశారు. మండలంలో 24 మంది రైతులకు నాలుగు లక్షల 86వేల 495 రూపాయలతో 56 సూక్ష్మ సేద్య యూనిట్లను మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ హార్టికల్చర్ అధికారి ఎం లావణ్య ప్రభ, ఎం టి ఏ ఓ మూర్తి మరియు వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

10.3 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-పాచిపెంట: మండలంలోని ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతమైన పి కోనవలస చెక్పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా జైపూర్ నుండి విశాఖపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సులో 10.3 కేజీల గంజాయి పట్టుబడినట్లు పాచిపెంట ఎస్సై ప్రకృద్దిన్ తెలిపారు. వెస్ట్ బెంగాల్ కు చెందిన షేక్ ముస్లిం ఇక్బాల్ కబీర అని ఇద్దరినీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు ఈ కేసుకి సంబంధించి సిఐ ధనుంజయ్ రావు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఆయన అందించిన సమాచారం మేరకు విజయనగరం వరకు ఆర్టీసీలో బస్సులో వెళ్లి అక్కడ నుండి ట్రైన్ ద్వారా కోల్కతా తరలించి ముర్షిదాబాద్ ప్రాంతంలో విడిగా అమ్మకాలు జరపడానికి తీసుకెళ్లినట్లు దర్యాప్తులో తేలిందని ఎస్సై తెలిపారు . గంజాయి విలువ సుమారు 26000 రూపాయలు ఉంటుందని అన్నారు.

కిచ్చాడ బీటి రహదారి ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం మండలంలో ఒక కోటి 42 లక్షలతో నిర్మించిన తోటపల్లి గుణుపూర్ రోడ్ నుండి కిచ్చాడమీదుగా వెంకటాపురం గ్రామం వరకు 2.75 కిలోమీటర్ల రోడ్డు ను మాజీ ఉపముఖ్యమంత్రి ,ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ ,వైసీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు శనివారం ప్రారంభించారు.. గత 25 ఏళ్లుగా పెండింగులో ఉన్న వెంకటాపురం వయా కిచ్చాడ వరకు రోడ్ పనిని పూర్తి చేయడం తో ఆ గ్రామాల్లో ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా కిచ్చాడ పంచాయతీ ప్రజలు తరపున ఎమ్మెల్యే దంపతులు ను దుశ్శాలువతో ఘనంగా సర్పంచ్ గవర రాజ్యలక్ష్మి ,విజయ్ శన్మనించారు. ఈ కార్యమంలో , ఎంపీపీ, శెట్టి పద్మావతి , జెడ్పీటీసీ జి.సుజాత ,వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి. నాగేశ్వరరావు,ఇతర ప్రజాప్రతినిధులు ,నాయకులు ,కార్యకర్తలు, అధికారులుపాల్గొన్నారు.

గొంప విద్యాసంకల్ప పరీక్షల్లో 'నలుగురు టాపర్స్' ఎంపిక

- ఈ టాపర్స్ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ కోచింగులో చేరినా 50శాతం ఫీజు చెల్లిస్తాం

- విలేకరుల సమావేశంలో పరీక్షల ఫలితాలు వెల్లడించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : చదువుకున్న యువతను ప్రోత్సహించడంలో భాగంగా ఇటీవల ఎస్.కోటలోని పుణ్యగిరి కళాశాలలో నిర్వహించిన గొంప విద్యాసంకల్ప పరీక్షల్లో నలుగురు టాపర్స్ ను ప్రొఫెసర్, టీచర్ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు నేతృత్వంలోని కమిటీ ఎంపిక చేసిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, యువనేత గొంప క్రిష్ణ వెల్లడించారు. ఎస్.కోటలోని గొంప క్రిష్ణ కార్యాలయంలో శనివారం సాయంత్రం టీడీపీ నాయకులతో కలిసి 'గొంప' పరీక్షల ఫలితాలను ప్రకటించారు. డీఎస్సీ మోడల్ పరీక్షకు పురుషులు-10, మహిళలు-15 మంది హాజరుకాగా వారిలో ఎస్.కోట మండలం, వినాయకపల్లి గ్రామానికి చెందిన గనివాడ గౌరినాయుడు, వేపాడ మండలం, బొద్దాం గ్రామానికి చెందిన పల్లి శ్రావణి 67 మార్కులు చొప్పున రావడంతో ఇద్దరినీ కమిటీ ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ టెస్టుకు కటాఫ్ మార్కులు 48మార్కులని తెలిపారు. ఇక ఎస్.ఐ, కానిస్టేబుల్ మోడల్ పరీక్షలకు మహిళలు-39, పురుషులు-31మంది హాజరుకాగా ఎస్.కోట మండలం, కొట్టాం గ్రామానికి చెందిన కొట్టుగుమడ మోహన్ బాబు 66 మార్కులు సాధించి టాపరుగా నిలిచాడని, ఈ పరీక్షకు కటాఫ్ 40 మార్కులన్నారు. అలాగే గ్రూప్ 1, 2 మోడల్ పరీక్షకు పురుషులు-49, మహిళలు-33మంది హాజరుకాగా ఎస్.కోట మండలం, సంతగయిరమ్మపేట గ్రామానికి చెందిన గోగాడ వెంకటరమణ 60 మార్కులు సాధించి టాపరుగా నిలిచాడని, ఈ పరీక్షకు 41కటాఫ్ మార్కులని, ఈ నలుగురు వారి గ్రూపుల్లో టాపర్లుగా నిలిచారన్నారు. టాపర్లుగా నిలిచిన నలుగురు విద్యార్థులకు ఉచితంగా వారు ఎంచుకున్న ఆశర్ల పుస్తకాలు అందజేయడంతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వారు కోరుకున్న కోచింగ్ సెంటరులో చేరి చదువుకోవచ్చని, ఇందుకోసం అయ్యే ఫీజులో 50శాతం మేము చెల్లిస్తామని గొంప క్రిష్ణ స్పష్టం చేశారు. ఈ పరీక్షల ఫలితాలు ఆన్లైన్లో త్వరలోనే వెల్లడించటంతో పాటు సెప్టెంబర్15లోగా వీరి కోచింగ్ కి అవసరమైన పుస్తకాలు అందజేస్తామని చెప్పారు. మొత్తంగా ఈ ఏపీపీఎస్సీ మోడల్ పరీక్షలకు 1350 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 882 మంది హాజరయ్యారని, 177మంది ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు లగుడు రవికుమార్, రాయవరపు చంద్రశేఖర్, గొరపల్లి రామ్, జుత్తాడ రామసత్యం, ఇప్పాక త్రివేణి, గుమ్మడి భారతి, ఎం.మంగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీకి అవార్డు

విశాలాంధ్ర-సీతంపేట: ఏరువాకఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ వారు కిసాన్ మహోత్సవం 2023 సంవత్సరముకు గాను ఉత్తమ రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ అవార్డును చిరంజీవి చౌదరి ఐఎఫ్ఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ. మార్కెటింగ్ మరియు సహకార శాఖ ఆంధ్రప్రదేశ్. జీవి సుబ్బారెడ్డి వైస్ చైర్మన్ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు చేతుల మీదుగా బి శంకర్రావు సీఈవో మన్యం సహజ ఉత్పద్దాల కంపెనీ అవార్డు పొందడం జరిగింది. ఈ కంపెనీ ఆర్ఫ్ సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సహకారంతో 2016 నుంచి రైతు ఉత్పత్తిదారుల కంపెనీలను ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం మార్కెటింగ్ చేయించడం వస్తువు విలువ ఆధారిత అభివృద్ధి చేయించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మన్యంసహజ లిఉత్పత్తిదారుల కంపెనీ కంపెనీలి 2017 సంవత్సరంలో ప్రారంభించి 1511 మంది రైతులు వాటా దారులతో సీతంపేట మండలంలో 70 గ్రామాల్లో పనిచేయడం జరుగుతుంది నేటికీ మూడు కోట్ల వ్యాపారాన్ని చేయడం జరిగింది, దీనిలో పైనాపిల్, పసుపు, కొండ చీపుర్లు, జీడి, చిరుధాన్యాల, చింతపండు మొదలైన అటవీ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసి, గ్రేడింగ్ చేసి వాటికి వస్తు విలువ ఆధారతలో చేయించడం జరిగింది. ఈ సంవత్సరం పైనాపిల్ లో 95000/ కాయలలో విశాఖపట్నం, విజయవాడ, శ్రీకాకుళంలో మార్కెట్ చేయడం జరిగింది. 25 వేల కాయలను వన్ దన్ వికాస్ కేంద్రాల ద్వారా విశాఖపట్నం రైతు బజార్ పెందుర్తిలో మార్కెట్ చేయడం జరిగింది ఒక్కొక్క ఇగో రైతుకు 15 రూపాయలు నుండి 12 రూపాయలు వరకు చెల్లించడం జరిగింది. అలానే పైనాపిల్ తో జూసు జామ్ పచ్చడిలో చేయించడం జరుగుతుంది తెలిపారు అలాగే 25 టన్నుల జీడి జీడిపిక్కలు కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా కృషి చేయడం 20 టన్నులు కొండ చీపుర్లు 25 టన్నుల పసుపు ఐదు టన్నుల చింతపండు 12 టన్నుల చిరుధాన్యాలు మార్కెటింగ్ చేయడం జరుగుతుంది చిరుధాన్యాలతో బిస్కెట్లు పౌడర్లు చేయించి మార్కెటింగ్ చేయడం జరుగుతుంది రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం ఆమదాలవలస వారు శిక్షణ కార్యక్రమాలు ఇచ్చి పైనాపిల్ చిరుధాన్యాలతో వస్తు విలువ ఆధారిత అభివృద్ధి చేయించడం జరుగుతుంది ఉద్యానవన శాఖ సహకారంలో కోల్డ్ రూమ్ మరియు కలెక్షన్ సెంటర్కు రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది వ్యవసాయ శాఖ రైతులకు సాంకేతిక అభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు కావడానికి అవార్డును ఎంపిక రావడానికి సహకరించిన నూక సన్యాసిరావు డైరెక్టర్ ఆర్ఫ్, కుప్పిలి వరప్రసాద రావు డిడియం నాబార్డ్, తుపాకుల నాగార్జున సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు.

ఆ 458 మందికి చేయూత అందేనా.?

- సచివాలయంలో డిఎ పోస్టు ఖాళీ, ప్రింటర్ లేదు

- దరఖాస్తులతో వలంటీర్లు పడిగాపులు

- ఆందోళన చెందుతున్న లబ్ధిదారులు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామి సచివాలయం-1 పరిదిలో ప్రభుత్వం అమలు చేసే చేయూత పథకానికి సంభందించి 458మంది ప్రస్తుత విడతలో అర్హులుగా ఉన్నారని వలంటీర్లు గుర్తించారు. వీరికి సంభందించిన పలు ధృవపత్రాలను సేకరించారు. అయితే వీటిని సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ నమోదు చేయాలి. ఆన్లైన్ చేసేందుకు ఈపోస్టు ఖాళీగా ఉండడంతో వలంటీర్లు పడిగాపులు కాస్తున్నారు. ఇక ఎవరినైనా ఇన్చార్జిగా నియమించాలని భావించినా సచివాలయంకు సంభందించిన ప్రింటర్ కూడా లేదు. దీంతో ఎవరు వచ్చినా ఉపయోగంలేదని స్థానికులు అంటున్నారు. ప్రస్తుతం చేయూత ధరఖాస్తుకు బహుశా రెండు మూడు రోజులు మాత్రమే గడువు ఇచ్చే అవకాశం ఉందని, ఇప్పటి వరకు ధరఖాస్తులు మావద్దనే ఉండిపోయాయని వలంటీర్లు చెబుతున్నారు. డిజిటల్ అసిస్టెంట్ ఆన్లైన్ చేసిన అనంతరం వెల్ఫేర్ అసిస్టెంట్ విచారణ చేస్తారని, కానీ ఇవన్నీ రెండు రోజులలో సాధ్యమా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సచివాలయం-1 పరిదిలో చేయూత లబ్ధిదారులు తమకు పథకం అందకుండా పోతుందేమోనని ఆందోళన చెందుతున్నారు. వెంటనే డిఎ పోస్టును భర్తీ చేయడమే కాకుండా, అవసరమై ప్రింటర్ను ఏర్పాటు చేయాలని వలంటీర్లు, లబ్ధిదారులు కోరుతున్నారు.

సచివాలయం వద్ద వలంటీర్లు పడిగాపులు

కేంద్ర జనరల్ సెక్రటరీగా అశోక్ కుమార్ ఎన్నిక పై అభినందనలు

విశాలాంధ్ర-బెలగాం : ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ కేంద్ర కార్యవర్గ కమిటీకి గత నెల న్యూఢిల్లీలో జరిగిన ఎన్నికలలో కేంద్ర జనరల్ సెక్రటరీగా నూతనంగా అశోక్ కుమార్ ఎన్నిక కాబడ్డారు. 18/08/2023 తేదీ శుక్రవారం రైల్వే బోర్డు నుండి అందుకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడినట్లు ఈస్ట్ కోస్ట్ రైల్వే జోనల్ కార్యవర్గ సభ్యులు, జోనల్ వైస్ ప్రెసిడెంట్ గందారపు శ్రీనివాసరావు తెలిపారు. ఈసందర్భంగా ఈస్ట్ కోస్ట్ రైల్వే జోనల్ కార్యవర్గ సభ్యులు జోనల్ వైస్ ప్రెసిడెంట్ గందారపు శ్రీనివాసరావు, అధ్యక్షులు రంజన్ బెహరా, జోనల్ కార్యదర్శి నాగాబత్తుల రామ్జీ, జోనల్ కోశాధికారి కపిలేష్ బాయ్, జోనల్ సహాయ కార్యదర్శి పెనుమాల ప్రకాషరావు శుభాభినందనలు తెలిపారు.

గంజాయి ఇతర మాదక ద్రవ్యాల రవాణా రహిత సమాజం కోసం కృషి సహకరించాలి

ఒడిస్సా నుంచి వచ్చే వాహనాలపై ప్రత్యేక నిఘా

- స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్

విశాలాంధ్ర-బొబ్బిలి : గంజాయి ఇతర మాదక ద్రవ్యాల రవాణా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బందికి సహకరించాలని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో,ఇన్స్పెక్టర్ ఆర్ జైభీమ్ పిలుపు నిచ్చారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ ,ఆధ్వర్యంలో రామభద్రపురం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహించారు..గంజాయి ఇతర డ్రగ్స్ లాంటి నిషేధిత పదార్థాలు రవాణా అవకుండా నిరోధించేందుకు ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని,ఇటువంటి తనిఖీ లకు వాహనదారులందరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డిపార్ట్మెంట్ వారికి తనిఖీలో సహకరించాలని సీఐ జైభీమ్ కోరారు

డ్రిప్ విధానంలో రైతులకు లాభాల పంట

విశాలాంధ్ర-జామి: పంటల సాగులో డ్రిప్ విదానాన్ని అమలు చేస్తే రైతులకు లాభాలతోపాటు, నీటి పొదుపు ఉంటుందని ఎపి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పిడి వి ఎన్ వి. లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని అలమండలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ యూనిట్ను ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలమండకు చెందిన గొంగాడ అచ్యుత రావు రైతుకు చెందిన 3.40 హెక్టార్లుకు సంభందించి డ్రిప్ యూనిట్ను ఏర్పాటు చేసారన్నారు. రూ.2,82,950ల విలువల కలిగిన ఈయూనిట్కు రూ.1,40,877లు రాయితీ వర్తిస్తుందన్నారు. ఎవరికైనా ఆసక్తి ఉంటే తమ కార్యాలయాన్ని లేదా సమీప వ్యవసాయ శాఖ సిబ్బంది సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఉద్యాన శాఖ సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో మరణించిన మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన సాలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ సంధ్యారాణి

విశాలాంధ్ర-మెంటాడ: మండలంలో చల్లపేట మాజీ ఎంపిటిసి గుంప్రోతు శ్రీను రెండు రోజుల కిందట గుండెపోటుతో మరణించడం జరిగింది గుండెపోటుతో మరణించిన శ్రీను కుటుంబ సభ్యులను ఇంటి వద్ద ఈరోజు ఉదయం సాలురునియోజకవర్గ ఇన్చార్జ్ గుమ్మడి సంధ్యారాణి కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వాళ్ళ కుటుంబ సభ్యుల్ని మనోధైర్యం కలగాలని ఆ భగవంతుని కోరుతున్నట్లు తెలియజేశారు ఎంపీటీసీ శ్రీను అందరితో కలుపుకొని పోతారని సౌమ్యుడని అందరితోటి కలుపుకొని పోయే మనసుతోనే అలాంటి మనిషి హఠాత్తుగా గుండుపోటుతో మరణించడం గ్రామానికి తీరనిలోటుని ఆమె అన్నారు జరిగింది ఎల్లవేళలా ఆ కుటుంబ సభ్యులకి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ఇటువంటి సాయి సహకారాలు కావాలన్నా అందించడానికి మేము అందరం ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నాను తెలియజేశారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరంమాజీ ఎంపీటీసీ రామచంద్రుడు పల్లి సింహాద్రి రెడ్డి రాజగోపాల్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుమ్మ సర్పంచ్ గా ఆరిక గోపాలరావు

విశాలాంధ్ర-కురుపాం: మండలం లోని గుమ్మ పంచాయతీ సర్పంచ్ ఉప ఎన్నిక లో వైసీపీ బలపర్చిన అభ్యర్థి ఆరిక గోపాలరావు 366ఓట్లు సాదించి సమీప అభ్యర్థి పై 54ఓట్లు ఆధిక్యం తో సర్పంచ్ గా విజయం సాదించారు.ఈ ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు బరిలో ఉండగా తెలుగు దేశం బలపర్చిన అభ్యర్థి కొండగొర్రి. వెంకటరావు312,తెలుగు దేశం రెబల్ అభ్యర్థి తోట పట్టయ్య 157ఓట్లు ,వైసీపీ రెబల్ బిమ్మక.భానుప్రసాద్ 79ఓట్లు ,నోటా 4 ,ఇన్ వేలిడ్ 19 ఓట్లు మొత్తం ఎన్నికల ముగిసిన సమయం ఒంటి గంట సమయానికి 937ఓట్లు పోల్ కాగా 76.6%పోలింగ్ శాతం నమోదు అయ్యింది .54ఓట్లు ఆధిక్యత సాదించిన వైసీపీ బలపర్చిన అభ్యర్థి ఆరిక.గోపాలరావు కు ఎన్నికల రిటర్నింగ్ అధికారి.ఎ.సాంబమూర్తి ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందజేశారు.

బిఎస్ఎఫ్ జవాన్ కుటుంబాన్ని టీడీపీ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని చినబోగిలి గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ నగర.ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన సందర్భంగా అతని తల్లితండ్రులను, కుటుంబ సభ్యులను పార్వతీపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొనెల.విజయచంద్ర శనివారం పరామర్శ చేసి కుటుంబాన్ని ఓదార్చారు. అతనితోపాటు టీడీపీ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, కొల్లి.తిరుపతిరావు, సబ్బాన. జగన్నాధం, మర్రాపు.శంకర రావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు కూడా నగర ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు గర్భాపు ఉదయ భానుకూడా ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిఓదార్చారు.

సేవా దృక్పథం గల్గిన వ్యక్తుల నుంచి దరఖాస్తులాహ్వానం

విశాలాంధ్ర-బెలగాం : పౌర హక్కుల రక్షణ చట్టం మరియు అత్యాచార నిరోధక చట్టాలను పార్వతీపురం మన్యం జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయుటకు గాను, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ నందు సభ్యులుగా నియామకం చేయుటకుగాను సాలూరు, పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఆసక్తి గల షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెంది, ఎటువంటి క్రిమినల్ కేసులు గాని మరియు పోలీసు కేసులు గాని లేకుండా సేవా దృక్పథం గల్గిన వ్యక్తుల నుంచి దరఖాస్తులు కోరబడుచున్నవని పార్వతీపురం మన్యం జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమము మరియు సాధికారత అధికారి మహమ్మద్ గయాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల పై అర్హతలు కలిగినటువంటి షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందినటువంటి సాలూరు మరియు పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గంలో నివాసం ఉన్నటువంటి వ్యక్తులు పూర్తి దరఖాస్తు ఫారంతో పాటుగా సంబంధిత వయస్సు, కులము మరియు ఇతరత్రా ధృపత్రములతో ఈనెల 31వ తేదీ లోపుగా జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమం మరియు సాధికారత అధికారి, ఆర్.సి.ఎం బిల్డింగ్ పార్వతీపురం మన్యం జిల్లా వారికి దరఖాస్తు చేసుకోవలసినదిగా పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

104 సేవలు ఉపయోగించుకోవాలి

డిఎంహెచ్ఓ డాక్టర్ జగన్నాధరావు

విశాలాంధ్ర-కొమరాడ : రాష్ట్ర ప్రభుత్వ 104 వైద్యసేవలు ప్రజలందరూ వినియోగించుకోవాలని శనివారం పరుశు రాంపురం గ్రామపంచాయతీలో నిర్వహించిన 104 శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జగన్నాధం రావు పరిసరించారు ఈ సందర్భంగా డిఎంహెచ్వో జగన్నాథం మాట్లాడుతూ ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా 104 వాహనం ద్వారా ప్రజలందరికీ వైద్యం లక్ష్యంతో ప్రతిరోజు రోజుకు ఒక గ్రామం వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని ప్రజలకు కావలసిన మందులను అలాగే వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధించిన రోగాలకు నెలకి సరిపడే మందులు ఇస్తానన్నారు మరియు వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నపిల్లలు గర్భిణీలు వృద్ధులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ గోరువెచ్చని వేడినీళ్లు తాగాలి అన్న ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతలు, శిశు ఆరోగ్యానికి కృషి చేయాలి : డిఐఓ డా. జగన్మోహనరావు

విశాలాంధ్ర-గరుగుబిల్లి/బెలగాం: గర్భిణీలు, బాలింతలు, శిశు ఆరోగ్యం కొరకు కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన గరుగుబిల్లి మండలం రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గర్భిణీలను గుర్తించి నమోదు త్వరితగతిన పూర్తి చేసి అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించాలన్నారు. వైద్య పరీక్షల, ఆరోగ్య తనిఖీల్లో అసాధారణంగా ఫలితాలు ఉన్న గర్భిణీలను హైరిస్క్ గా గుర్తించి ప్రసవం పూర్తయిన కొన్ని రోజుల వరకూ పూర్తి స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా ఆ గ్రామ పరిధిలో ఉండే గర్భిణీలు, బాలింతలకు అవసరమైన అన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సంబంధిత ఎఫ్ డిపి యాప్ లో వివరాలు వెంటనే నమోదు చేయాలన్నారు. సచివాలయాల వారీగా ఎఫ్ డిపి యాప్ లో నమోదు చేసిన గర్భిణీ, బాలింతల ఆరోగ్య వివరాలను ఆయన పరిశీలించి, పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయాలన్నారు. నవజాత శిశువుల గృహ సందర్శనలు చేసి ఆరోగ్య వివరాలు ఇ - ఆశా యాప్ లో నమోదు చేయాలన్నారు. ఏవైనా ప్రమాదకర సూచికలు గుర్తిస్తే వెంటనే తగు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ల్యాబ్, వ్యాక్సిన్ నిల్వలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అరుణ కుమారి, సూపర్ వైజర్స్ ప్రకాష్, జయగౌడ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

పిఎసిఎస్ ద్వారా రైతులకు శిక్షణ తరగతులు



విశాలాంధ్ర-కొమరాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పిఎసిఎస్ ద్వారా సభ్యత్వం పొందిన రైతులందరికీ శిక్షణ కార్యక్రమం శనివారం కొమరాడ మండలం పిఎసిఎస్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారం భించారు ఈ కార్యక్రానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రైతు సంఘం అధ్యక్షులు ఎం సూర్యనాయుడు మాట్లాడుతూ పిఎసిఎస్ బ్యాంకుల ద్వారా ప్రతి రైతు ఆర్థికంగా పొలోపతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఈ శిక్షణ తరగతులు ప్రతి ఒక్క రైతు వినియోగించు కోవాలని రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన రాయితీలను మరియు సబ్సిడీ విత్తనాల్లో సద్వినం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా పిఎసిఎస్ అధికారి ఎం రమేష్ బాబు కొమరాడ పి ఎస్ సి ఎస్ అధికారి మాధవ రైతులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పలు కేసులు నమోదు

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లా వ్యాప్తంగా ఇసుక, గంజాయి, పశువులు అక్రమ రవాణా, కోడి పందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసులు, సెబ్ అధికారులు తనిఖీల్లో భాగంగా దాడులు నిర్ఒవహించి ఒకరిని అరెస్టు చేయడంతో పాటు 1.08 లీటర్ల %×వీఖీా% మద్యం స్వాధీనం చేసుకున్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై 16 కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 16 కేసులు నమోదు చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టి ప్రజలు, వాహనదారులకు రహదారి భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు ఈ-చలనాలుగా విధించారు. ప్రజలకు దిశాఎస్ ఓ ఎస్ యాప్ పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లాలో డ్రైవ్ చేపట్టి, దిశ యాప్ నుడౌన్లోడ్, రిజిస్ట్రేషన్ చేయించారు. పోలీసు సిబ్బంది వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, ఐపిఎస్ పోలీసు కార్యాలయంలో "పోలీసు సంక్షేమ దివస్" నిర్వహించి, వారి నుండి విన్నపాలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులకు మాదక ద్రవ్యాలు వలన కలిగే అనర్థాలను వివరించి, వాటి వలన కలిగే దుష్ప్రభావాలను తెలిపి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరుతూ అవగాహన కల్పించారు.

పటిష్ట భద్రతా ఏర్పాట్లతో ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఉప ఎన్నికలు

విజయనగరం జిల్లా ఎస్పీ ఎం. దీపిక

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం జిల్లాలో ఆగస్టు 19న నిర్వహించిన స్థానిక సంస్థల ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. జిల్లాలో ఐదు సర్పంచ్, 8 పంచాయతీ వార్డు స్థానాలకు స్థానిక సంస్థల ఉప ఎన్నికలను నిర్వహించగా, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని జిల్లా ఎస్పీ తెలిపారు. అన్ని పోలింగు కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. ఉప ఎన్నికలు జరిగే హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్ గ్రామాల్లో గ్రామస్థులు, నాయకులతో స్థానిక పోలీసు అధికారులు గ్రామ సభలు నిర్వహించి, ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతీ పోలింగు కేంద్రం వద్ద సిఐ స్థాయి అధికారులను నియమించామన్నారు. విజయనగరం మండలం పడాలపేట, పూసపాటిరేగ మండలం కొప్పర్ల, గంట్యాడ మండలం పెంట శ్రీరాంపురం, వంగర మండలం లక్ష్మీపేట, ఓనీ అగ్రహారం పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు ఉప ఎన్నికలు జరగగా, జిల్లా ఎస్పీ ఎం.దీపిక పూసపాటిరేగ మండలం కొప్పర్ల, విజయనగరం మండలం పడాలపేట పోలింగు కేంద్రాలను సందర్శించి, భద్రత ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించారు. కొప్పర్ల పోలింగు కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న భోగాపురం సిఐ బి.వి.వెంకటరావు, పడాల పేట పోలింగు కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న రూరల్ సిఐ టి.వి. తిరుపతిరావులతో జిల్లా ఎస్పీ మాట్లాడి, భద్రతా పరమైనపలు సూచనలు చేసారు. ఉప ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ సిఐ కే.కే. వి. విజయనాథ్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.